# మహబూబాబాద్ జిల్లాలో దారుణం

## రాడ్‌తో కొట్టి చంపిన మామ



**టీ మీడియా,జూన్16, మహబూబాబాద్ :** మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం ఉప్పరపల్లి గ్రామంలో ఓ యువకుడు దారుణ హత్యకు గురయ్యాడు. ఉప్పరపల్లి గ్రామానికి చెందిన నరేశ్(35), గత కొంత కాలంగా మద్యానికి బానిసై తన భార్యను తీవ్రంగా వేధిస్తున్నాడు. ఈ క్రమంలో భార్య పుట్టింటికి వెళ్లి నరేశ్‌పై కేసముద్రం పోలీస్ స్టేషన్‌లో కేసు పెట్టింది.

**వివాదంలో రాడ్‌తో కొట్టిన మామ**

నరేశ్‌ది తన అత్తగారి ఊరు ఒకటే కావడంతో అక్కడికి వెళ్లి భార్య,

4లో

Digital, tmedia.net.in

# టీ-మీడియా

ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 160
సంచిక : 277
పేజీలు : 4

GSTIN: 36FDKPS1308P1ZX | Analytics ID: UA-194163459
Domain ID : DC7812B9B3101414BB98847D724E48B3A-IN

బుధవారం, జూన్ 17, 2026

# తనిఖీలు నిల్

## -సరిహద్దు ప్రాంతాల్లో నకిలీ విత్తన దందా

## -ప్రమాణాలు పాటించని విత్తన, ఫర్టిలైజర్ దుకాణాలు





**టిమీడియా జూన్ 16, ఖమ్మం బ్యూరో:**
**అన్నదాతలు ఈ ఏడాది వానకాలం సాగుకు సిద్ధమవుతున్నారు. అయితే ప్రతి ఏడాదీ రైతులకు నకిలీ విత్తనాల గండం తప్పడం లేదు. ఆదిలోనే అడ్డుకోవాల్సిన ప్రభుత్వ అధికార యంత్రాంగం మీనమేషాలు లెక్కిస్తోంది. ఆలస్యంగా తనిఖీలు చేస్తుండటంతో సరిహద్దు ప్రాంతాల నుంచి వచ్చిన నకిలీ విత్తనాల విక్రయాలు జిల్లాలో ప్రతి ఏటా యథేచ్ఛగా సాగుతున్నాయి. రైతన్నలు సాగుకు సిద్ధమవుతున్న దశలోనే అధికారులు ఎరువుల దుకాణాల్లో తనిఖీలు చేపట్టాల్సి ఉంది.. కానీ, ఆ దిశగా ఏనాడూ చర్యలు చేపట్టింది లేదు.**

ఎక్కడైనా నకిలీ విత్తనాలు పట్టుబడితే మాత్రం ఆ రెండ్రోజులు తెగ హడావుడి చేస్తుంటారు. నకిలీ విత్తనాలతోపాటు కాలపరిమితి ముగిసిన ఎరువులను విక్రయిస్తున్నట్లు ప్రతి ఏటా విజిలెన్స్ దాడుల్లో గుర్తిస్తూనే ఉన్నారు. అయితే ముందస్తు తనిఖీలతో 'నకిలీ'కి స్వస్తి చెప్పవచ్చని రైతులు అభిప్రాయపడుతున్నారు. ఇదిలాఉంటే.. దుకాణాల తనిఖీల్లో లోపాలు బయటపడినప్పుడు కొంతమంది అధికారులు వ్యాపారులతో కుమ్మక్కై జేబులు నింపుకుంటున్నట్లు ఆరోపణలు సైతం వినిపిస్తున్నాయి. ఖమ్మం జిల్లాలో విత్తన, ఎరువుల షాపుల నిర్వాహకులు ప్రభుత్వ నిబంధనలను యథేచ్ఛగా ఉల్లంఘిస్తున్నారు. గడువు ముగిసిన, నకిలీ, నాసిరకం విత్తనాలు, ఎరువులను విక్రయించడంతో పంట దిగుబడి దెబ్బతిని రైతులకు భారీ నష్టాన్ని మిగులుస్తున్నారు. జిల్లాలో గతేడాది ఈ తరహాలో పలు ఫర్టిలైజర్ దుకాణాల్లో లోపాలు వెలుగుచూడటం కలకలం రేపింది. అధికారులు ఇంకా లోతుగా దర్యాప్తు చేస్తే అనేక దుకాణాల్లో లోటుపాట్లు వెలుగుచూసే అవకాశం ఉంది. తనిఖీలను పారదర్శకంగా నిర్వహిస్తే నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందించే అవకాశం ఉంటుందనే అభిప్రాయం రైతుల నుంచి వ్యక్తమవుతున్నది.

**వ్యాపారులతో చేతులు కలిపి**

వ్యవసాయాధికారులు మాత్రం వ్యాపారులతో చేతులు కలిపి

4లో

# మెరుగైన వైద్య సేవలు అందించాలి..





## - జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

**టీమీడియా జూన్ 16, వైరా:** ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉంటూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు. మంగళవారం వైరా నియోజకవర్గంలో జిల్లా కలెక్టర్ పర్యటించారు. వైరా పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని క్యాజువాలిటీ, లేబర్ రూమ్, ఎమర్జెన్సీ వార్డ్, ఓపి రూమ్, ల్యాబ్, అందుబాటులో ఉన్న వైద్య సదుపాయాలు, రోగులకు అందుతున్న సేవలు, మందుల నిల్వలు, సిబ్బంది హాజరు తదితర అంశాలను పరిశీలిస్తూ రోగులతో మాట్లాడి ఆసుపత్రిలో అందుతున్న సేవల వివరాలను ఆరా తీశారు. రోగులకు అందుతున్న వైద్య సేవలు, సిబ్బంది పనితీరు, రోజువారీ కేసుల వివరాలు, ముఖ్యమైన రిజిస్టర్లు, నెలవారీ నివేదికలను, ఔషధాల లభ్యత, పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించి, సేవలు మరింత నాణ్యంగా అందేలా వైద్య అధికారులు చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూలి వైద్యులు, సిబ్బంది సకాలంలో అందుబాటులో ఉంటూ ప్రజలకు మెరుగైన వైద్య చికిత్స అందిస్తే ఎక్కువ మంది రోగులు ప్రభుత్వ ఆసుపత్రికి వస్తారని తెలిపారు. ఆసుపత్రిలో సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని, అనవసరపు సి-సెక్షన్ ఆపరేషన్ చేయవద్దని అన్నారు. వార్డ్ లో కేసు షీట్ లను పరిశీలిస్తూ రోగులకు అవసరమైన ఔషధాల లభ్యతపై ప్రత్యేకంగా విచారించి, అన్ని రకాల అవసరమైన మందులను తగిన స్థాయిలో నిల్వ ఉంచాలని సూచించారు. ఆసుపత్రి పరిసరాలను శుభ్రంగా ఉంచి, రోగులకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించాలని అన్నారు. అంతకు ముందు వైరా మండలం కేంద్రంలో నూతనంగా రూ. 37.50 కోట్ల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న 100 పడకల ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ భవన నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గుర్తించిన ప్రాధాన్యత

4లో



# సబ్‌స్టేషన్‌కు తాళం వేసిన స్థలదాత



## సిపిఎం నాయకుడి కుటుంబాన్ని పరామర్శించిన కందాల.

**టీ మీడియా .జూన్ 16, కూసుమంచి:**ఇటీవల మృతి చెందిన సిపిఎం నాయకులు ఎర్రబోయిన వీరస్వామి కుటుంబాన్ని పాలేరు మాజీ శాసనసభ్యులు కందాల ఉపేందర్ రెడ్డి మంగళవారం మండలంలోని నేలపట్ల గ్రామంలో నీ ఆయన స్వగృహము లో పరామర్శించారు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. మృతి పట్ల కందాల తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతుడు కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపి, కందాల ఉపేందర్ రెడ్డి వారికి మనోధైర్యం కల్పించారు. కందాల వెంట కూసుమంచి మండల మాజీ జెడ్పి టిసి ఎర్ర బోయిన భారతి, కూసుమంచి మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు వేముల వీరయ్య ప్రధాన కార్యదర్శి ఎం డి ఆసిఫ్ తదితరులు పాల్గొని నివాళులర్పించి తమ సానుభూతి తెలిపారు.

## మైనర్ బాలిక కుటుంబానికి న్యాయం చేయాలి

**నిందితుడికి కఠిన శిక్ష విధించాలి:ఐద్వా**

**టీ మీడియా.జూన్16,సింగరేణి(కారేపల్లి):**ఖమ్మం నగరంలో అత్యాచారానికి గురైన మైనర్ బాలిక కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలిచి న్యాయం చేయాలని ఐద్వా వైరా డివిజన్ అధ్యక్షురాలు కొండబోయిన ఉమావతి డిమాండ్ చేశారు.మంగళవారం కారేపల్లిలో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ,12 ఏళ్ల మైనర్ బాలికపై కామాంధుడు అత్యాచారానికి పాల్పడి,ఆ ఘటనను కప్పిపుచ్చుకునేందుకు అపార్ట్‌మెంట్‌పై



నుంచి కిందికి తోసి హత్యాయత్నానికి పాల్పడడం అత్యంత దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు.నిందితుడిని చట్టం ముందు నిలబెట్టి కఠినంగా శిక్షించాలని,ఇలాంటి అమానుష ఘటనలు పునరావృతం కాకుండా మహిళా రక్షణ చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.తీవ్ర గాయాలతో చికిత్స పొందుతున్న బాలికకు ప్రభుత్వం మెరుగైన వైద్యం అందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని,బాధిత కుటుంబానికి తగిన ఆర్థిక సహాయం అందించాలని ఆమె డిమాండ్ చేశారు.దేశంలో మహిళలపై అత్యాచారాలు,హత్యలు రోజురోజుకు పెరుగుతున్నాయని,నిందితులను గుర్తించి శిక్షించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మరింత కఠినంగా వ్యవహరించాలని ఉమావతి అన్నారు.సామాజిక,ఆర్థిక,రాజకీయ పలుకుబడితో దోషులు శిక్షల నుంచి తప్పించుకునే పరిస్థితులకు అడ్డుకట్ట వేయాలని కోరారు.ఖమ్మంలో మైనర్ బాలికపై అత్యాచారానికి పాల్పడిన వ్యక్తిపై వేగవంతమైన విచారణ జరిపి కఠిన శిక్ష విధించడం ద్వారా ప్రభుత్వం తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని ఆమె పేర్కొన్నారు.ఈ సమావేశంలో ఐద్వా నాయకురాళ్లు సురపాక ధనలక్ష్మి,స్వరూప రాణి తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక లారీల అడ్డగింత

**టీమీడియా జూన్ 16,బూర్గంపహాడ్ :** ఇసుక లారీలు రయ్.. రయ్ మంటూ రాకపోకలు సాగిస్తుండడంతో రోడ్లు ధ్వంసమవుతున్నాయని పేర్కొంటూ బూర్గంపహాడ్‌కు చెందిన రైతులు, ప్రజలు, స్థానికులు సోంపల్లి ర్యాంపు వద్ద లారీలను మంగళవారం అడ్డుకున్నారు. వ్యవసాయ సాగు సమయం కావడంతో రైతులు ట్రాక్టర్ల ద్వారా వ్యవసాయ పరికరాలు, ఎరువులు, పురుగుమందులు తమ పొలాలకు ఈ దారుల గుండానే వెళ్లాల్సి రావడంతో ఈ దారులను ఎంచుకున్న ఇసుక లారీలు ఇటుగా రాకపోకలు సాగిస్తుండడంతో రోడ్లన్నీ గుంతలు పడి అధ్వాన్నంగా మారాయని, దీంతో తమ వ్యవసాయ పనులకు ఆటంకం కలిగిస్తున్నారని ఆరోపించారు. ఇసుక ర్యాంపు నిర్వాహకులు దారి మార్చుకుని ఇసుక రవాణా సాగించాలని లేదంటే లారీలను అడ్డుకుంటామని హెచ్చరించారు.



**పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధిత గ్రామాల సర్పంచ్‌లు**

**టీ మీడియా.జూన్16,సింగరేణి(కారేపల్లి):**కారేపల్లి మండలం భాగ్యనగర్ తండాలో ఏర్పాటు చేసిన విద్యుత్ సబ్‌స్టేషన్‌కు స్థలదాత మంగళవారం తాళం వేయడంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది.సబ్‌స్టేషన్ కోసం భూమిని ఇచ్చిన స్థలదాత లాకావత్ లక్ష్మి తనకు ఉద్యోగం,పరిహారం వంటి అంశాల్లో అధికారులు స్పందించడం లేదని ఆరోపిస్తూ మరోసారి సబ్‌స్టేషన్‌కు తాళం వేసింది.భాగ్యనగర్ తండా సబ్‌స్టేషన్‌కు గతంలో కూడా పలుమార్లు తాళం వేయడం,అనంతరం అధికారులు ,ప్రజాప్రతినిధులు చర్చలు జరిపి సమస్యను తాత్కాలికంగా పరిష్కరించడం జరుగుతూ వస్తోంది.అయితే ఈ వివాదం కారణంగా ప్రతి సారి సుమారు ఎనిమిది



గ్రామపంచాయతీల ప్రజలు విద్యుత్ అంతరాయంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మంగళవారం సబ్‌స్టేషన్‌కు తాళం వేసి విద్యుత్ సరఫరాను నిలిపివేయడంతో సంబంధిత గ్రామాల ప్రజల్లో ఆందోళన నెలకొంది.ఈ నేపథ్యంలో విద్యుత్ సబ్‌స్టేషన్‌లోకి అక్రమంగా ప్రవేశించి విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగించారని ఆరోపిస్తూ స్థలదాత లాకావత్ లక్ష్మిపై భాగ్యనగర్ తండా సర్పంచ్ బానోత్ హీరాలాల్,ఉసిరికాయలపల్లి సర్పంచ్ గుగులోత్ వరలక్ష్మి, పోలంపల్లి సర్పంచ్ దారావత్ హేమలత,గుట్టకిందిగుంపు సర్పంచ్ ఉండం రాఘవులు, అప్పాయిగూడెం సర్పంచ్ దందు ప్రవీణ్‌తో పాటు సబ్‌స్టేషన్ ఆపరేటర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని,ప్రజలకు నిరంతరాయ విద్యుత్ సరఫరా అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామాల ప్రజలు కోరుతున్నారు.



## మోతకు మించిన బరువులు??

**స్థానికులల్లో ఆందోళనలు**

**టీ మీడియా, జూన్ 16 , తిరుమలాయపాలెం :** రహదారులపై గ్రానైట్ రాళ్లతో తరలిస్తున్న లారీలో నిబంధనకు విరుద్ధంగా అధిక బరువు కలిగిన రాలను తరలిస్తుండగా స్థానిక రహదారులపై ప్రయాణిస్తున్న ప్రయాణికులు ఓవర్ లోడ్ తో ప్రయాణిస్తున్న లారీల పక్కన ప్రయాణించాలంటే ప్రాణాపాయంగా భావిస్తూ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు అంతేకాకుండా ఈ రాళ్లు ఎక్కడ జారి పడతాయో అని ఇతర వాహనాలు కూడా భయంతో ప్రయాణించడం జరుగుతుంది ఇటువంటి ఓవర్ లోడ్ తో లారీలో ప్రయాణించడం వల్ల రోడు మార్గాలు దెబ్బ తినడమే కాకుండా ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని స్థానికులు వ్యక్తపరుస్తున్నారు ఇటువంటి పరిమిషన్లు మించిన ఓవర్ లోడ్ తో ప్రయాణిస్తున్న లారీలలో సంబంధిత రవాణా మరియు గనుల శాఖ అధికారులు తనిఖీలను జరిపి వాటిపై తగిన చర్యలు తీసుకోవాలని ప్రజల సూచిస్తున్నారు.



## బీసీ ముస్లిం సర్పంచ్‌ల సత్కారం

**టీ మీడియా, జూన్ 16 ముదిగొండ :** బీసీ టైమ్స్ , బీసీ సమాజ్ సంయుక్త ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నూతనంగా ఎన్నికైన బీసీ ముస్లిం సర్పంచ్‌ల ఆత్మీయ అభినందన సత్కార కార్యక్రమం హైదరాబాద్‌లోని రవీంద్రభారతి ఆడిటోరియంలో అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా, ఉమ్మడి జిల్లా పరిధిలోని న్యూ లక్ష్మీపురం గ్రామ భారత రాష్ట్ర సమితి సర్పంచ్ సలీమా ఖాసీం బాబు సాధించిన విజయానికి గుర్తింపుగా వారిని నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. సర్పంచ్ సలీమా ఖాసీం బాబు తరపున వారి కుమారుడు, యువ నాయకులు సమీర్ అహ్మద్ ఈ వేదికపై నిర్వాహకుల నుంచి శాలువా, జ్ఞాపికతో సన్మానాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీత సమీర్ అహ్మద్ మాట్లాడుతూ... బీసీ ముస్లిం సామాజిక వర్గాల నుంచి ప్రజాప్రతినిధులుగా ఎన్నికైన వారిని గుర్తించి, ఇలాంటి పెద్ద వేదికపై గౌరవించడం అభినందనీయమని కొనియాడారు. న్యూ లక్ష్మీపురం గ్రామ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, గ్రామాన్ని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు సర్పంచ్ సలీమా ఖాసీం బాబు నాయకత్వంలో నిరంతరం కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వచ్చిన పలువురు ప్రముఖులు, బీసీ సంఘాల నాయకులు, మేధావులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. సన్మానం అందుకున్న సమీర్ అహ్మద్‌కు న్యూ లక్ష్మీపురం గ్రామ ప్రజలు, అభిమానులు మరియు స్థానిక నాయకులు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.



## వ్యవసాయ విస్తరణ అధికారి కు వీడ్కోలు

**-- నూతన వాసంతికి సాదర స్వాగతం**

**టీ మీడియా, జూన్ 16 ముదిగొండ :** ముదిగొండ మండల వ్యవసాయ విస్తరణ అధికారి మౌనిక బదిలీ అయిన సందర్భంగా స్థానిక రైతులు ఆమెను ఘనంగా సన్మానించి, వీడ్కోలు పలికారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో రైతులు ఆమెకు శాలువా కప్పి, బహుమతిని అందజేశారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ... మౌనిక తమ పదవీ కాలంలో రైతులకు నిరంతరం అందుబాటులో ఉంటూ, ప్రభుత్వ పథకాలను అందిస్తూ ఎంతో ప్రతిభావంతంగా సేవలందించారని కొనియాడారు. ఆమె భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.అనంతరం, ముదిగొండ మండలానికి కొత్తగా బదిలీపై వచ్చిన నూతన వ్యవసాయ విస్తరణ అధికారి వాసంతికి రైతులు, తోటి సిబ్బంది ఘనంగా స్వాగతం పలికారు. ఆమెకు పుష్పగుచ్ఛం అందించి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా నూతన వ్యవసాయ విస్తరణ అధికారి వాసంతి మాట్లాడుతూ... రైతులందరికీ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, వ్యవసాయ రంగంలో ఎదురయ్యే సమస్యల పరిష్కారానికి, ప్రభుత్వ రాయితీలు సకాలంలో అందేలా తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ముదిగొండ పరిసర ప్రాంతాల రైతులు, వ్యవసాయ శాఖ సిబ్బంది మరియు స్థానిక ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సామూహిక అక్షరాభ్యాసం

**టీ మీడియా, జూన్ 16 ముదిగొండ :**ముదిగొండ మండల పరిధిలోని మిట్టగూడెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (పీఎంశ్రీ)లో విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. నూతన విద్యా సంవత్సరాన్ని పురస్కరించుకుని పాఠశాలలో చేరిన చిన్నారులకు గ్రామ ప్రజాప్రతినిధులు, ప్రముఖుల సమక్షంలో సాంప్రదాయబద్ధంగా ఓనమాలు దిద్దించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ ఉపేందర్, ఉపసర్పంచ్, పాఠశాల ఛైర్మన్, వార్డు సభ్యులు సతీష్ హాజరయ్యారు. చిన్నారుల చేత అక్షరాలు రాయించి, వారి విద్యాభ్యాసానికి శుభారంభం పలికారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఉపేందర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతుందని, తల్లిదండ్రులందరూ తమ పిల్లలను పాఠశాలల్లో చేర్పించి ప్రభుత్వ వసతులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. చిన్నారులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు నరేష్, సాయికుమార్ బుర్ర, అలకుంట ఉపేందర్, పాల్గొన్నారు.





## సుడా చైర్మన్, కలెక్టర్ తో మర్యాదపూర్వక భేటీ

**టీమీడియా జూన్ 16, ఖమ్మం:** మంగళవారం ఖమ్మం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్‌ను సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సుడా పరిధిలో చేపట్టాల్సిన పలు అభివృద్ధి పనులకు సంబంధించిన ప్రతిపాదనలను కలెక్టర్‌కు అందజేశారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల విస్తరణ, ప్రజలకు మరింత మెరుగైన సేవల అందింపు, అభివృద్ధి కార్యక్రమాల అమలు వేగవంతం చేయడం వంటి అంశాలపై చర్చించారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులను ప్రణాళికాబద్ధంగా చేపట్టి ప్రాంత సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.




## ప్రతి రైతుకు యూరియా సరఫరా చేయాలి

**టి మీడియా,జూన్ 16, ఏన్కూరు :** సాగు భూమి కలిగిన ప్రతి రైతుకు యూరియా సరఫరా చేయాలి అని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంత రాంబాబు ఉపాధ్యక్షులు దుగ్గి కృష్ణ డిమాండ్ చేశారు. రైతు సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మంగళవారం తెలంగాణ రైతు సంఘం ఏన్కూరు మండల కమిటీ ఆధ్వర్యంలో రైతు సమస్యలు పరిష్కారం కోరుతూ వ్యవసాయ శాఖ అధికారులకు రైతులు వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంత రాంబాబు ఉపాధ్యక్షులు దుగ్గి కృష్ణ మాట్లాడుతూ యూరియా సరఫరా లో రాష్ట్ర ప్రభుత్వం యాప్ ప్రవేశపెట్టడం వల్ల సాగు భూమి కలిగి ఉండి పట్టాదారు పాసుపుస్తకాలు లేకపోవడం వల్ల యూరియా పొందలేని పరిస్థితి ఏర్పడింది అని అన్నారు. పట్టాదారు పాసుపుస్తకాలు తో సంబంధం లేకుండా భూమి కలిగిన ప్రతి రైతుకు యూరియా సరఫరా చేయాలి అని అన్నారు. ఎరువులు, పెట్రోల్ డీజిల్ ధరలు పెరగడంతో రైతుల పైన భారం ఎక్కువ పడింది అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి భూక్యా లక్ష్మ,ఏన్కూరు మండల అధ్యక్షులు సందూరి శ్రీనివాసరావు, కార్యదర్శి గుండా సత్యనారాయణ రెడ్డి, డివిజన్ ఉపాధ్యక్షులు దొంతి బోయిన నాగేశ్వరరావు, వెల్పల రాములు, ఇటికాల లెనిన్, గంగరాజు,మల్లయ్య లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మెరుగైన వైద్య సేవలు అందించాలి..

పనులు త్వరితగతిన నాణ్యత తో పూర్తి చేయాలని, జిల్లా యంత్రాంగం పనుల పూర్తిలో సమన్వయ సహకారం అందించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ప్రభుత్వం వైద్య రంగాల అభివృద్ధిని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుని ముందుకు సాగుతున్నదని తెలిపారు. పట్టణంతో పాటు గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన, మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడమే ప్రభుత్వ ముఖ్య లక్ష్యమని అన్నారు.పనుల నాణ్యతపై ఎటువంటి రాజీ ఉండకూడదని, ప్రతి దశలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ నిర్మాణాలు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పనుల్లో ఆలస్యం లేకుండా ముందస్తు ప్రణాళికతో అవసరమైన వనరులు సమకూర్చుకుని, నిర్ణీత గడువులోపే పూర్తి చేయాలని సూచించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట డిసిహెచ్ఎస్ డా.రాజశేఖర్ గౌడ్, సంబంధిత అధికారులు, వైద్య సిబ్బంది, తదితరులు ఉన్నారు

## మహబూబాబాద్ జిల్లాలో దారుణం

అత్త, మామలతో ఘర్షణకు దిగాడు. దీంతో ఆగ్రహావేశాలతో నరేశ్? మామ ఇనుప రాడ్?తో దాడి చేశాడు. దీంతో నరేశ్? అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికుల సమాచారంతో విషయం తెలుసుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మహబూబాబాద్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బంధుమిత్రుల రోదనలతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# నాణ్యమైన విద్యుత్ ను అందించటమే లక్ష్యం

**-ఎమ్మెల్యే రాందాస్ నాయక్**



**టి మీడియా, జూన్ 16.ఏన్కూరు :** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి గ్రామానికి మెరుగైన విద్యుత్ సేవలు అందించేందుకు కృషి చేస్తున్నట్లు వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాసు నాయక్ తెలిపారు. మండల పరిధిలోని తిమ్మారావుపేట గ్రామంలో టీఎస్ఎన్‌పీడీసీఎల్ ఆధ్వర్యంలో సుమారు రూ.30 లక్షల వ్యయంతో నిర్మించనున్న ఏడీఈ (అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్) భవనానికి ఆయన శంకుస్థాపన చేశారు. బురద రాఘవపురంలో రెండు కోట్ల పదహారు లక్షల వ్యయంతో నిర్మించనున్న సబ్ స్టేషన్ నిర్మాణానికి ఎమ్మెల్యే శంఖుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క విద్యుత్ శాఖలో అనేక సంస్కరణలు చేపట్టి ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. వైరా నియోజకవర్గంలో తిమ్మారావుపేట కేంద్రంగా విద్యుత్ శాఖకు సంబంధించిన రెవెన్యూ సేవలను ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. ఏడీఈ భవనంలో ఏడీఈ, ఏఈ, ఈఆర్‌వో తదితర విద్యుత్ శాఖ సేవలు ఒకేచోట అందుబాటులో ఉండటంతో, విద్యుత్ బిల్లులు మరియు ఇతర సమస్యల పరిష్కారం కోసం ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం ఉండదని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమం, గ్రామీణాభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తోందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు సుమలత, రాణి, ఉప సర్పంచులు గొంది శ్రీనివాసరావు, బరపటి వెంకట నారాయణ, ఎస్ఈ శ్రీనివాసాచారి, ఎస్ఏఓ శ్రీధర్, డీఈలు బుద్ధుపవర్, రమేష్, ఏఈ శ్రీధర్, ఏడీఈ యాసీన్, ఏఈ ఉమాకాంత్, వెంకన్న, కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# తనిఖీలు నిల్

తూతూమంత్రంగానే దాడులు నిర్వహిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఎమ్మార్పీ కన్నా ఎక్కువ డబ్బులు వసూలు చేయడం, ఎరువుల సరఫరా కొరతను సృష్టించి సొమ్ము చేసుకోవడం వ్యాపారులకు అలవాటుగా మారింది. స్టాక్ రిజిస్టర్లను సరిగ్గా నిర్వహించడం లేదు. కొన్ని దుకాణాలు లైసెన్స్ లేకుండా, గడువు ముగిసిన లైసెన్స్‌తో వ్యాపారాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. రైతులకు తప్పుడు సమాచారం ఇవ్వడం, నాసిరకం ఉత్పత్తులను అధిక నాణ్యత కలిగినవిగా చెప్పి నిబంధనలను అతిక్రమిస్తున్నారు. ఎరువులు, విత్తనాలను కృత్రిమ కొరత సృష్టించడానికి హోర్డింగ్ చేయడంతో ధరలు పెరుగుతున్నాయి. ధ్రువీకరించని విత్తనాలు, నిషేధిత రసాయనాలతో కూడిన ఎరువులు, అనధికారిక ఉత్పత్తుల విక్రయాలు యథేచ్ఛగా సాగుతున్నాయి.

**ప్రమాణాలు పాటించని దుకాణాలు**

ఎరువులు, విత్తనాల విక్రయ దుకాణాలు తప్పనిసరిగా వ్యవసాయ శాఖ నుంచి లైసెన్స్ పొందాలి. లైసెన్స్ పొందడానికి దుకాణం యజమాని నిర్దేశిత అర్హతలు కలిగి ఉండాలి. దుకాణం స్థలం, నిల్వ సౌకర్యం, ఎరువులు, విత్తనాలు నిర్దేశిత నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలి. ఉదాహరణకు.. ఎఫ్‌సీవో, బీఐఎస్, సీడ్ సర్టిఫికెట్స్ స్టాండర్డ్స్ వంటివి పాటించాలి. విత్తనాలకు సంబంధించి ధ్రువీకరణ, నాణ్యత గుర్తింపు ఉండాలి. ఎరువులపై రసాయన కూర్పు, తయారీ, గడువు తేదీలు, బ్యాచ్ నంబర్ వంటి వివరాలు స్పష్టంగా లేబుల్స్‌పై ఉండాలి. ఎరువుల ధరలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయించిన ప్రకారం ఎమ్మార్పీకి మాత్రమే విక్రయించాలి. విత్తన ధరలు తయారీదారు నిర్దేశించిన ధరలకు అనుగుణంగా ఉండాలి. దుకాణాలు తమ స్టాక్ వివరాలను రిజిస్టర్‌లో పొందుపరచాలి. ఇందులో కొనుగోలు, విక్రయం, నిల్వల వివరాలు స్పష్టంగా ఉండాలి. అధికారుల తనిఖీ సమయంలో ఈ రికార్డులను సమర్పించాలి. దుకాణంలో లైసెన్స్, ధరల జాబితా, స్టాక్ వివరాలను ప్రదర్శించాలి. ఎరువులు, విత్తనాలను తేమ, వేడి ఇతర పర్యావరణ కారకాల నుంచి రక్షించే విధంగా నిల్వ చేయాలి, నాసిరకం, గడువు ముగిసిన ఉత్పత్తులను విక్రయించకూడదు. కొన్ని దుకాణాలు ఎరువులు, విత్తనాలతోపాటు పురుగు మందులు కూడా విక్రయిస్తాయి. ఇవి ఇన్‌సెక్టిసైడ్స్ యాక్ట్ 1968 కింద నిబంధనలను పాటించాలి, ఇవేమీ సగానికి ఎక్కువ అమలు కావడం లేదన్నది బహిరంగ రహస్యం. అయినప్పటికీ చర్యలు తీసుకోవడంలో వ్యవసాయ శాఖ వెనుకాడుతుండటం విడ్డూరంగా మారింది.

**అధికారుల నిర్లక్ష్యం**

ఎరువులు విత్తనాల దుకాణాల్లో నిబంధనల ఉల్లంఘనలు జరిగితే ప్రభుత్వం కఠినచర్యలు తీసుకునే అవకాశం ఉంది. రైతులు, ఇతర వినియోగదారులు స్థానిక వ్యవసాయ శాఖ కార్యాలయం లేదా కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేయవచ్చు. ఫిర్యాదులను తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ వెబ్‌సైట్ లేదా ఈ-కృషి పోర్టల్ ద్వారా ఆన్‌లైన్‌లో కూడా సమర్పించవచ్చు. నాసిరకం ఉత్పత్తులు, అధిక ధరలతో నష్టపోయిన రైతులు జిల్లా వినియోగదారుల ఫోరంలోనూ ఫిర్యాదు చేయవచ్చు. రైతులు ఎరువులు, విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు బిల్లు తీసుకోవడం, లేబుళ్లను పరిశీలించడం, నాణ్యత గురించి అవగాహన కలిగి ఉండటం ముఖ్యం. అధికారులు తమ విధులను సక్రమంగా నిర్వహించేలాచూడాలి.